

# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జూలై 2013

సంపుటి : 19 — 223 — సంచిక : 7




## నిర్మలమగు మనస్సు! నీతిర్నయ నిదాన విధానము! నిష్కళంక సేవ చేయు నాయకులుండిన స్వర్గమేల మనకు!

**- ప్రత్యహము! ప్రత్యవేక్షత! నరనశ్చరిత ఆత్మలుండిన అవినీతి ఉండునా? అవని నసహానముండునా? -**

మనమున మంచిని తలపము. మంచి పనులను చేయము. మంచి పనులు చేసే వారిని హర్షింపము. మచ్చుకు మంచి కొంత కనబడినను మననీయం. మనం చేసే వికృత పనులను మనం చేస్తూ, దైవం (పోనీ ప్రజలే అనుకోండి) అనుకూలించలేదని బాధపడతాం.

**వినుపురుషుడు గావింపని**
**పనుల కదైవమని యెట్లు ఫల మొనరించున్–**

మనం చేయవలసిన పనులను మనం చేయకుండా, యాగాలు, యజ్ఞాలు చేసి పనులను సాధించాలంటే ఫలమిస్తుందా! ఇవ్వనే ఇవ్వదు.

అందుకే పూర్వులు, పెద్దలు, సిద్ధులు, మునులు సచ్ఛీలమును పెంచుకొనవలెనని, ప్రేమను జీవితాదర్శముగా చేసుకోవలెనని, ప్రేమకు లక్ష్యము ప్రేమగానే ఉండవలెనని, ప్రేమే ఏకైక జీవిత ధర్మమని, అన్ని మతాలలోనూ, అందరు మత పెద్దలూ చెప్పారు. ఈ మత పెద్దలందరికన్నా 'మహాభాగవతం' మరో మెట్టెక్కువగా చెప్పింది:

**"పరహితము సేయు నెవ్వడు**
**పరహితుండగను భూత పంచకమునకున్**
**బరహితమె పరమ ధర్మము**
**పరహితునకు నెదురు లేదు సర్వేందు ముఖీ!–** అన్నారు పోతనగారు. పో– 'తన' అంటే తనదైన తపన లేనివాడు, పరహితము కోరువాడు అన్నారు 'మహాభారతం'లో కూడా

**విచ్చలవిడి నింద్రియముల**
**వెచ్చటికైన జనంగ నిచ్చిన నరకము –** అంటూ హెచ్చరించారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న విచ్చలవిడి పనులే రచ్చకెక్కి చిచ్చును పెడుతున్నాయ్. డబ్బున్నవానికీ, అధికారం ఉన్నవానికీ, అధికారం కోసం ఆరాటపడేవానికీ, సంపాదించిన సిరిసంపదలు తృప్తినివ్వడం లేదు. ఇంకా ఇంకా కావాలనే బలీయమైన కోరిక పెరిగి అవినీతికీ, అధికారదాహానికీ, అరాచకానికీ, హింసా ప్రజ్వలనకూ బాటలు వేస్తూ, దేశభవిష్యత్తును బీటలు వారింపచేస్తున్నది. ఒకప్పుడు ఏకఖండంగా ఉన్న జంబూద్వీపం ఖండ, ఖండాలైపోయింది. భరతవర్షంగా ఉన్న భారతదేశం నేపాల్, భూటాన్, చైనా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, కాంబోడియా (కాంభోజి)గా విడివడి, ఇప్పుడు కాశ్మీర్ కూడా కబళింపులకు గురియవడమే గాకుండా, దేశమును రాష్ట్రాలుగా విడిపోనిచ్చింది. అలా కొన్ని రాష్ట్రాలు మరల అంతర్రాష్ట్రాలుగా విడిపోవడానికి పావులు కదుపుతున్నాయ్.

గురువూ లేడు, శిష్యుడూ లేడన్న తత్త్వవేత్త జిడ్డు కృష్ణమూర్తిగారు సహితమూ

**'ఒకే జాతి – అది మానవజాతి!**
**ఒకే ధర్మం – అది విధి నిర్వహణా ధర్మం!**
**ఒకే సత్యం – అది 'ప్రేమ' అన్నారు!**
**నిష్కంళక ప్రేమను హృదిని నిలిపి**
**సర్వజీవుల కుపకృతి సలుపకున్న–**
**పుట్టిఫలమేమి నరుడిగా పుడమియందు**
**ఇంతకన్నను వేరెద్ది ఎరుకపరుతు'** అన్నారు భగవాన్ శ్రీ సత్యసాయి.

అంటూనే ప్రతి మానవుండును బ్రతికి నుండుట స్వార్థంబునకు కాదు, సంఘసేవ చేయుటకేనన్న శ్రేష్ఠ భావంబుతో మెలగుచుండిన మేలు కలుగు! – అన్నారు.

**ప్రేమ రూపంబు బ్రహ్మంబు ప్రేమమయము**
**ప్రేమప్రేమతో సంధింప నీమమగును**
**కాన ప్రేమను గట్టిగా కలిగియున్న**
**అద్వితీయంబు నొందంగ అర్హుడగును!**

అన్నారు ఆ మహనీయుడు నిత్యనిరంజనుడైన సత్యసాయి.

నిర్మలమగు మనసు! నిష్కళంకపు సేవయు! నిరతము నెఱపు నాయకు లుండిన ఈనాడు భూలోక స్వర్గం గాకుండా ఉంటుందా? దేవతలు అవధూత లవతరించిన భూమి! దేవుడనేక మారులు నరునిగా అవతరించిన పుణ్యభూమియందు అవినీతిని, అధర్మాన్నీ, స్త్రీల పట్ల జరిపే అత్యాచారాల్నీ అణగద్రొక్కే అరివీర భయంకరులైన యువతరం తరలి రావాలి! ఓ వందమంది సత్శీలురైన ధీరులు ముందు కొచ్చిననూ – ఈ దేశం నిత్యకల్యాణం జరుపుకుంటూ పచ్చతోరణం కట్టుకుంటుంది.



బుధజన విధేయుడు

*– గోటేటి శ్రీరామారావు*

ముఖపత్రం

### భయాన్విత విశ్వరూపం

*అనంత ముఖములు, అగ్నిని ప్రజ్వలింపచేసే నేత్రములు, కోరలందు నలిగిపోతున్న కౌరవాది క్రూరయోధులు, సమస్త విశ్వమందలి తరులు, గిరులు, నదులు, సాగరాలు, హిమఖండముల బండలు పడిన ఉజ్వల బీభత్సం కోరలనుంచీ భుగభుగ వచ్చే సెగలతో విరాట స్వరూపమును చూచి భయవిహ్వాలుడైన పార్థుడు. ఆ భయంకర ప్రళయ విలయం రాకుండా ఉండాలంటే భగవత్కరుణే శరణ్యమని ప్రార్థిస్తున్న పార్థుడు. – ఈ ఉజ్వల గంగా ప్రళయంను ఆపే పురుషోత్తముడొక్కడు లేడు! కలుషాత్ములాపగలరా కేశవా?*



Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

## - మహామనిషి -

## సమాజ ఉన్నతికి ప్రయోజనకారి కావాలనే సదుత్తమ భావ దర్శకుడు!

# బి.ఎన్. రెడ్డి!!

- జానుమద్ది హనుమచ్ఛాస్త్రి



కళను వ్యాపార దృష్టితో చూడకూడదు. కళాకారునికి సమాజం పట్ల గురుతర మైన బాధ్యత వున్నది. అవాంఛనీయ సన్నివేశాల ద్వారా, అశ్లీల సంభాషణలద్వారా అసభ్యమైన పాటలు, నృత్యాల ద్వారా ప్రేక్షకులలోని నీచాభిరుచులను రెచ్చకొట్ట కూడదు. కళాత్మకమైన సంస్కృతి సుసంపన్నమైన దృశ్య కావ్యం సినిమా. ఉత్తమ విలువలను, ప్రతిబింబించే సామాజిక ఇతివృత్తమై ఉండాలి. సామాజిక ప్రయోజనం కలిగించే చిత్రాలనే నిర్మించాలి – అనే సత్సంకల్పం సదాశయంతో సినీరంగ ప్రవేశం చేసిన మేటి దర్శకుడు బి.ఎన్. రెడ్డి. అటువంటి ఉదాత్తమైన విలువలను తన జీవితాంతం, **తుచ** తప్పకుండా పాటించిన దర్శకుడు.

మన తెలుగు చలనచిత్రరంగంలోనే కాదు; దక్షిణాది భారత చలనచిత్ర రంగంలోనే బి.ఎన్. రెడ్డి ఒక్కరే అనడంలో ఆశ్చర్యం లేదు. చిరస్మర ణీయమైన కళాత్మక దర్శకుడు బి.ఎన్. రెడ్డి. రెక్కల గుర్రం పరుగెత్తుకు వచ్చిందంటే అది 'వాహినీ' చిత్రమే అయి ఉంటుంది. ఆయన చిత్రాలు శిలోన్నతికే మేలుబాటలు వేసాయ్. ఆయన చిత్రాల్లో స్వర్గసీమ, సుమంగళి, దేవత, మల్లీశ్వరి ఆణిముత్యాలు. బిఎన్ దర్శకత్వంలో వాహినీ సంస్థ యేర్పడినపుడు చిత్తూరు వి. నాగయ్యే కథానాయకుడు. కథానాయకికి తగిన పాత్ర ఉండేది. విరహాలు, అహరహ విరుపులూ ఉండేవి కావు.

బి.ఎన్. రెడ్డిగా అత్యధిక జనాదరణ పొం దిన బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి 1908 నవంబర్ 16న కడప జిల్లా పులివెందుల తాలూకా (ఎద్దులయ్యగారి) కొత్తపల్లిలో సంపన్న రైతు కుటుంబం నందు జన్మించారు.

తండ్రి నరసింహారెడ్డి మద్రాసులో వ్యవసాయ సంబంధమైన పరికరాల వ్యాపారం చేస్తుండేవారు. అయితే బి.ఎన్. రెడ్డి బాల్యమంతా మాతామహుల గ్రామం వొట్టిపాడులో గడచింది. అతని మూడోయేట గ్రామంలో ప్రదర్శించిన ఒక వీధి నాటకం చూశారు. మరుసటి రోజు ఉదయం భాగవతులు ఇంటికి వచ్చినపుడు, రాత్రి వాళ్లు పాడిన ఒక పద్యాన్ని పొల్లుపోకుండా రాగయుక్తంగా పాడటం విన్న బిఎన్‌గారి తాతయ్య, భాగవతులు, ఆశ్చర్యపోయారు. 'ప్రపేదిరే ప్రాక్తన జన్మ విద్యా' అన్నట్లు పుట్టుకతోనే కళలను సొంతం చేసుకొన్నారాయన. మద్రాసులోనే హైస్కూలు విద్య ముగించారు. స్కూలు వార్షికోత్సవంలో రవీంద్రనాథ ఠాగూర్ రాసిని 'ఆటమ్ ఫెస్టివల్? 'శాక్రఫైస్' నాటకాల్లో నటించి, ఉత్తమ పాత్రధారిగా బహుమతులందు కొన్నారు. ఆంధ్ర నాటక సభలో సభ్యుడుగా చేరి రాఘవ నేతృత్వంలో ప్రదర్శించిన 'చంద్రగుప్త! నాటకంలో నందుని పాత్రధారిగ ప్రశంసలందుకొన్నారు.

గాంధీజి మద్రాసుకు వచ్చినపుడు వారి దర్శనం చేసుకొన్న బి.ఎన్. తన విలువైన దుస్తులను తగులబెట్టి ఖద్దరు వస్త్రధారణ ప్రారంభించారు. కడపజిల్లాలో 'దత్తమండల చరఖా సమితి' ప్రారంభించారు. జాతీయోద్యమానికి స్వస్తి చెప్పి ఆడిట్ అండ్ అకౌంట్స్ చదివి అప్రెంటీస్‌గా పనిచేశారు. ప్రజామిత్ర పత్రికా కార్యాలయానికి తరచుగా వెళ్తూ ప్రముఖ రచయితలతో పరిచయం పెంచుకొన్నారు. ప్రముఖ బెంగాలీ దర్శకుడు దేవకీబోస్ నిర్మించిన 'సీత' చిత్రం చూసి సినిమా రంగ ప్రవేశం చేసి 'గృహలక్ష్మి' చిత్ర నిర్మాణంలో పాల్గొన్నారు. దర్శకుడు హెచ్‌ఎం రెడ్డి అభిప్రాయాలు నచ్చక, ఆ సంస్థనుండి వైదొలగారు. ఉత్తమ చిత్రాలను తీసి ప్రజలలో ఉత్తమాభి రుచులను పెంచాలన్న ఆశయంతో మూలా నారాయణస్వామి, బి. నాగిరెడ్డి మరి కొందరితో కలిసి వాహినీ సంస్థ స్థాపించి, వందేమాతరం, సుమంగళి, దేవత, స్వర్గసీమ వంటి విలువైన చిత్రాలు నిర్మించారు. ఆసియాలో పెద్దదైన వాహినీ స్టూడియో నిర్మించారు. బంగారుపాప, పూజాఫలం, రంగులరాట్నం చిత్రాల తర్వాత కృష్ణదేవరాయల కాలం నాటి ఇతివృత్తంతో, 'మల్లీశ్వరి' చిత్రం ద్వారా దేవులపల్లి కృష్ణశాస్త్రి గారిని తెలుగు చలనచిత్ర రంగానికి పరిచయం చేసిన ఘనత బి.ఎన్.గారికే దక్కుతుంది.

'నటయోగి' నాగయ్యను 'గృహలక్ష్మి' చిత్రం ద్వారా పరిచయం చేసారు బి.ఎన్. నాగయ్య నటించిన వందేమాతరం, సుమంగళి, స్వర్గసీమ ఖండాంతర ఖ్యాతినందు కొన్నాయి. నాగయ్య సంగీత దర్శకత్వం వహించారు. నాగయ్య, నారాయణరావు, లింగమూర్తి, భానుమతిలతో నిర్మింపబడిన 'స్వర్గసీమ' చెన్నపట్నంలో ఒకే థియేటర్‌లో సంవత్సరం పైగా ఆడింది. అందులో భానుమతిపాడిన **ఓహోహో పావురమా!** పాట కోసం ప్రేక్షకులు తిరిగి తిరిగి చిత్రాన్ని చూశారు. తెలుగేతరులను ఆకర్షించిన గొప్ప చిత్రం. 1938 నుండి 1969 వరకు 31 సంవత్సరాల్లో బిఎన్ రెడ్డి కేవలం పదకొండు చలనచిత్రాలే నిర్మించారు. రాశికంటే వాసి మిన్న అనేవారాయన. ఎన్ని నెలలైనా శ్రమించి తాను లక్ష్యంగా పెట్టుకున్న కళాత్మక విలువలను సాధించిన 'కళాతపస్వి' బిఎన్ రెడ్డి అన్నారు విఖ్యాత దర్శకులు కె. విశ్వనాథ్. చలనచిత్రం సకల కళా సమన్వితమైన మహా కావ్యం అనే విశ్వాసం కలవారాయన. సముద్రాల రాఘవాచార్య సిఫారసుతో ఘంటసాలను తెలుగు చలనచిత్ర రంగానికి పరిచయం చేసిన ఘనత బి.ఎన్.కే చెల్లు.

బిఎన్ అందుకొన్న అవార్డులు అతి విశిష్టమైనవి. 1945లో బి.ఎన్. నిర్మించిన 'స్వర్గసీమ' వియత్నాంలో జరిగిన అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లోను, 'మల్లీశ్వరి' చైనాలో జరిగిన తూర్పు ఆసియా ఫిలిమ్ ఫెస్టివల్‌లోను ప్రదర్శింపబడి ప్రశంస లందుకొన్నాయి. 1955లో బి.ఎన్. దర్శకత్వం వహించిన 'బంగారుపాప' చిత్రానికి స్వర్ణపతకం లభించింది. 'రంగులరాట్నం' చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం 'బంగారు నంది' అవార్డు ఇచ్చింది. *(తరువాయి 5వ పేజీలో)*


SOUTHERN TRAVELS

happy holidaying...

SOUTHERN TRAVELS PVT.LTD.

(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970

18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.

Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466

Fax : 011-2875 7308, 4250 2090

e-mail : info@southerntravels.in

Winners of National Award as "The Best Domestic Tour Operator" 2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India

Book online through www.southerntravels.com

Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets

Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027

Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565

Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN

ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ

HOTEL SOUTHERN style. comfort. enjoy.

ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.

Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport





ఆర్యవైశ్య ప్రముఖుల్లో పెండేకంటి వెంకట సుబ్బయ్య తరువాత అనతి కన్నా ఘనునిలా తారాస్థాయికి ఎదిగి పోయినవాడు కొణిజేటి రోశయ్య. ఆయన ముఖ్యమంత్రివరకూ ఎదుగు తాడని ముప్పై సంవత్సరాల క్రితం ఊహించి ఆయనకే చెప్పాను. నా అంచనాలకు మించి ముఖ్యమంత్రి నుంచీ, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కావడం నేనూహించనది. అయితే ఆర్యవైశ్యుల్లో ఎదుగుదల కలవాడూ, ప్రజల సుఖసౌఖ్యాల పెరుగుదల కోరు వాడు ఒక్క టి.జి. వెంకటేషే! ఆయన ఒక్కడే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అగ్ర గణ్యుడు కాగలడని ఆశాభావంతో ఉన్నాను. ఆరోజు చూడాలని కలలు గంటున్నాను.

**ఆర్యవైశ్య వంశోద్భవుడు ఆర్యగుణ సంపన్నుడూ,**
**దయాశీలి, దానశీలి, రాయలసీమ రత్నం!**
**రాష్ట్ర చిన్ననీటి పారుదల శాఖామాత్యుడు**
**ఆర్యవైశ్య అంతర్జాతీయ సమాఖ్యకు శంఖం పూరించారు**

# శ్రీ టి.జి. వేంకటేష్!

**అది యేమో తెలియా, ఆనందమేదో మదిలోన కలిగే వింతగా-'** అరవై ఏండ్ల క్రితం బెంగుళూరులోని 'ప్రజామత' వారపత్రికలో సహ సంపాదకునిగా పనిచేస్తున్నపుడు- అలనాటి అందాల హీరో సిహెచ్. నారాయణరావు తీసే చిత్రం కోసం వ్రాసిన నా పాట ధ్వని ముద్రితమైంది కానీ 'సెల్యూలాయిడ్' పై కెక్కలేదు.

**ఆ**నాడు 2012 డిసెంబర్ 28వ తేదీ, మధ్యాహ్నం 11 గం॥లకు నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ద్వితీయ పర్వపు రోజు- వేదిక మీద మంత్రిణి గల్లా అరుణకుమారి, మంత్రులు వట్టి వసంతకుమార్, పార్థసారథులు, సాహితీ వసంతకుడు కె.వి. రమణాచారి ఐఏఎస్ ప్రభృతులు. నాకో మహనీయ సత్కారం చేస్తున్న సమయంలో, పులకింత ధృతి ఆనంద సందోహంతో వెనుక నుంచి వచ్చి కౌగలించుకున్న అమాత్యవర్యుడు టి.జి. వేంకటేష్‌ను చూచి పులకించి పోయాను. రెండు మూడు దశాబ్దాల అకళంకిత, అంకిత అమేయ వాత్సల్యం పండించిన **'టి.జి'** వ్యాపారాత్మకంగా పారిశ్రామికంగా **టీ ట్రేడ్ జి** గ్రేట్ అనిపించుకున్న ఘనాపాటి. స్నేహానికి ప్రాణమిచ్చే సౌజన్యశీలి. రాజకీయాల్లో ప్రవేశించినప్పటికినీ, ఆయన అందరివానిగనే మసిలాడు. తొలి రాష్ట్ర రాజధానిగా కర్నూలు మిణుకులు కొద్దిరోజులే ఉన్నప్పటికినీ ఆ కళలుగానీ, సౌకర్యాలుగానీ కలిగిన జాడ లేదు. తుంగభద్ర పుష్కరాలు వచ్చినప్పటికినీ, ఆ సమయంలో నడుము మునగడానికైనా నీరు లేదు. లారీలతో నీరు తెప్పించి, తుంగభద్రలో కురిపించిన ఘనచరిత **టి.జి.వి.దే!** త్రాగునీటి కొరతను, దాహార్తిని తీర్చిన ఘనుడు. ప్రజలే 'తను'గా 'తానే' ప్రజలుగా భావించి మెలగిన ప్రజా మనిషి. ఇలా వ్రాస్తూపోతే ఓ బృహద్గ్రంథమై పోతుంది. నాకు వెన్నెముక. శ్రేయోగాముడు, సంరక్షకుడు. శతంజీవిగా వర్థిల్లాలని నా ప్రార్థనం. ●

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది


అంబికా దర్బార్‌బత్తి

(4వ పేజీ తరువాయి) 1974లో కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదుతో గౌరవించింది. 1975లో 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డు అందుకొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవడాక్టరేట్లతో సత్కరించాయి. 1958 -1963 మధ్య ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా సేవలందించారు.

యువకుడైన బి.ఎన్. బళ్ళారి రాఘవతో మాట్లాడుతూ 'మీ తర్వాత రాయలసీమ పరువు నిలిపే కళాకారులెవ్వరూ నాకు కనపడటం లేదు' అన్నపుడు వెంటనే రాఘవ, బి.ఎన్. భుజం తట్టి "లేకేం, నీ వున్నావుగా" అన్నారు. రాఘవ వాక్కు ఫలించి బి.ఎన్. చలనచిత్ర రంగంలో కీర్తి శిఖరాలందుకొన్నారు.

తెనాలిలో ప్రముఖ వైద్యులు డా. పాటిబండ్ల దక్షిణామూర్తి, క్లాసికల్ ఫిల్మ్ సొసైటి నెలకొల్పటమే గాక, కళాత్మక దర్శకుడు బిఎన్ రెడ్డి అనే విశిష్ట సచిత్ర గ్రంథాన్ని రచించారు. బి.యన్.వారింట ఆతిథ్యం స్వీకరించి ఉత్తమ చిత్రాల పట్ల ఆసక్తి పెంపొందించాల్సిన బాధ్యత ఫిల్మ్ సొసైటీల మీద ఉందని అభినందించారు.

బి.ఎన్. దంపతుల ఏకైక సంతానం లక్ష్మి. ఆమె భర్త ఎచ్.జి.వి. రెడ్డి (మె.ఎ.ఎస్. మైసూరు మహారాజా ఏజెంటుగా ఇంగ్లాండులో వుండేవారు. 1961లో లక్ష్మి ఆరోగ్యం దెబ్బ తినగా మద్రాసులోని ఎచ్.టి. వీరారెడ్డి హాస్పిటల్‌లో చేర్చారు. ఆమె 31వ యేటనే అకాల మృతి చెందారు. సున్నిత మనస్కులైన బి.ఎన్. కుమార్తె మృతితో తల్లడిల్లిపోయారు. మూడేళ్ళు సినీ రంగానికి దూరంగా ఉంటూ కాలం గడిపారు.

బి.ఎన్. ఆరోగ్యం 1972 నుండి క్షీణింపసాగింది. 1972లో వారికి శస్త్ర చికిత్స జరిగింది. మధుమేహ వ్యాధితో బాధపడేవారు. వయస్సులో వున్నపుడు సిగరెట్లు తెగ పీల్చేవారు. కుమార్తె మృతితో ఆ అలవాటు మానుకొన్నారు. 1972 తర్వాత గుండెజబ్బుతో బాధపడినారు. ఒకసారి విమానాశ్రయంలో దిగి నడవలేక కూర్చుండిపోయారు. 69 సంవత్సరాల వయసులో గుండెజబ్బు ఉధృతమైంది. 1977 అక్టోబర్ చివరి వారంలో తమ్ముడు బి.నాగిరెడ్డి అధునాతన వైద్య సౌకర్యాలతో నిర్మించిన విజయా హాస్పిటల్‌లో చేర్పించారు. హాస్పిటల్‌లోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో దాదాపు 15 రోజులు మృత్యువుతో పోరాడిన బి.యన్. రెడ్డి 1977 నవంబర్ 8న దివంగతులయ్యారు. భర్త వియోగ బాధాతప్తురాలైన శ్రీమతి అచ్చమ్మ బి.ఎన్. మరణించిన ఒకటిన్నర సంవత్సరం తర్వాత కన్నుమూశారు.

"సంగీత సాహిత్య, నృత్య, శిల్పాది లలిత కళా రహస్యాలను ఆపోశనం పట్టి బి.ఎన్. దేవకీబోస్, శాంతారామ్, సత్యజిత్‌రే, రాము కరియాత్ మహా దర్శకుల కోవకు చెందిన కళాతపస్వి. బిఎన్. అని ప్రముఖ నటీనటులు, చలనచిత్ర నిర్మాతలు ఆ మహనీయునికి నివాళులర్పించారు. ప్రభుత్వం బి.ఎన్. స్మారకార్థం తపాలా బిళ్లను విడుదల చేసింది. ఒక మహా వృక్షం కూలిన తర్వాతనే దాని ఎత్తును బాగా కొలవగలం' **బిఎన్** పోయిన తరువాతనే కాదు, ఆయన ఉన్నప్పుడు కూడా ఆయనతో పోల్చగల దర్శకులు లేరు.

*(ప్రముఖాంధ్ర పత్రికా సంపాదకుడు గోటేటి శ్రీరామారావు అప్పుడు 'మధురవాణి', 'సినీరమ' పత్రికల సంపాదకత్వం నెరపుతుండేవారు. ఆ పత్రికలపట్ల బి.యన్., నాగయ్య, లింగమూర్తి, సిహెచ్ నారాయణరావులు ఎంతో గౌరవం సన్నిహిత్యం కలిగి ఉండేవారు.)* ●

# ముక్కోటి దేవతలొక్కటైనారు - ముక్కంటి ఆశీస్సులు హర్షవర్షాలై చి॥ అశ్వథ్ బ్రహ్మోపదేశానికి దృశ్యాదృశ్య దీవెనలందచేసారు!

## - రెండు శుభకార్యాలు రెండు కల్యాణ మండపాల్లో జరగడం మెండైన ఆనందం నిండి వెల్లువలై పారింది -

వడపళనిలోని కుమరన్ కాలనీ వెంకటేశ్వర కల్యాణమండపంలో బాల బ్రహ్మచారి వటువు చి॥ అశ్వథ్‌లో తేజస్సు నింపాడా అన్నట్టున్నాడు! ఎక్కడ అమెరికా, ఎక్కడ ఇండియా? అక్కడే అమెరికాలోను ఉత్సాహభరితంగా, ఊహించని విధంగా విశ్వయోగి విశ్వంజీవొడిలో గోటేటి అశ్వథ్ కూర్చుని 'రామచంద్రుడు, వశిష్టుని వొడిలో బ్రహ్మోపదేశం పొందినట్లు పొందాడు. అయినా భారతదేశం వేదభూమి- వశిష్ట విశ్వామిత్రాది మహాఋషులు నడయాడిన జ్ఞానభూమిగా యతీంద్రులు మంత్రదష్ట విశ్వామిత్ర ఋషి వరేణ్యుడు- యీ దండకారణ్యవనాంతర సీమలోనే శ్రీరామచంద్రునిచే పునః పునః గాయత్రీమంత్ర అనుష్టానం చేయించారు. ఆకలి, నిద్రలను దరికిచేరని 'బల - అతిబల' మంత్రోపదేశం చేయించిన ధర్మజ్ఞాన గడ్డ యీ భారతదేశం.

రెండు దశాబ్దములపై చిలుకుగా అమెరికాలో ఉంటున్న గోటేటి మూడవ కుమారుడు గోటేటి నాగసాయి ప్రసాద్‌కు ఆర్షధర్మము అంటే అమితమైన అభిమానం, ఆరాధనాభావం. ఆస్తికునిగా, భగవరాధానను తూ.చ తప్పక పాటించే వ్యక్తి! సూర్యోదయాత్పూర్వమే లేచి స్నాన సంధ్యా వందన పూజలొనర్చి దైనిక కార్యాల్లో పాల్గొనే ఆర్ష ధర్మపరుడు. గురువుల పట్ల భక్తి ప్రపత్తులు కలవాడు. విశ్వయోగి విశ్వంజీ అనుంగు భక్తుడు. ఏ మహనీయుడు న్యూజెర్సీ వెళ్లినా, వారికి ఆతిథ్య పూజలు సలిపి ఆశీస్సులందుకోకుండా ఉండడు. అతని అర్ధశరీర ల॥స॥రాలైన సుప్రీత కూడా అవే ఆరాధనా భావాలు కల అర్ధాంగి. ఆ దంపతులు పిల్లలిరువురూ పాఠశాలకు వెళ్లే ముందు పూజామందిరముకు వెళ్లి దైవప్రార్థన చేసిన తరువాతనే పిల్లలచే ఫలహారంచేయిస్తారు. ఆ దంపతులిరువురికీ వేంకటేశ్వరుడు, సాయి, సత్యసాయిబాబాలు ఇలవేల్పులు. ప్రతి గురువారమూ సాయి భజన హారతులు, శనివారం వెంకటేశ్వర ఆరాధనలో పిల్లలు కూడా పాల్గొంటారు. ఆదివారం వస్తే శ్లోకా తరగతులు, భగవద్గీతా పఠనం తరువాత పిల్లలిరువురికీ క్రీడలతో పాటు కళలలోకూడా ఆసక్తిని కలుగజేశారు. పెద్దపిల్ల అంజన కూచిపూడి నృత్యంలోను, వీణను వాయించడంలోనూ, చిన్న కుమారుడు అశ్వథ్ శ్లోక పఠణంలోనూ, మృదంగ అభ్యాసంలోనూ శ్రద్ధాళువులై పాల బుగ్గల వయసులోనే ప్రార్థనా భావం అలవరచుకున్నారు.

భారతీయ ధర్మంలో క్రతువులు చేసే అర్హత బ్రహ్మోపదేశం (ఉపనయనం) నుండే ఆరంభమవుతుంది. **'ఓం'**కు జీవితంలో అత్యంత ప్రాధాన్యత నిచ్చి నందున అక్షర స్వీకారంతో కూడా **'ఓం'**తోనే ప్రారంభిస్తారు. ఏ మంత్రానికైనా పవిత్రతను సంతరింపజేసేది ఓంకారమే!

**ఓంకార బిందు సంయుక్తం**
**నిత్యం ధ్యాయంతి యోగినః**
**కామదం మోక్షం చైవ**
**ఓం కారాయ నమో నమః**

-అందుకే ఏ కార్య ప్రారంభానికైనా గణపతి స్తుతితోనే ప్రారంభిస్తాం. ఆ గణపతి ప్రార్థనం కూడా!

**ఓం గణానాం త్వా గణపతి గోం హవామహే**
**కవిం కవీనా మురుమశ్ర వాస్తమయ్**
**జ్యేష్ట రాజం బ్రహ్మణాం! బ్రహ్మతస్పత ఆనః**
**శృణ్వన్నూతి భిస్సీద సాధనం!**

ఓ గణాధిపతీ విఘ్న వినాశకుడవగు నీకు ప్రణామములు! నీవు సర్వజ్ఞుడవు. సాక్షాత్ప్రరబ్రహ్మవు. చక్రవర్తులకు చక్రవర్తివి. వేదమంత్రంతోనే నిన్ను స్తుతిస్తున్నాం. మా సంకల్పమును సిద్ధింపజేయమని వేడుకుంటున్నాం- ప్రారంభంలోనే ఆయన్నుస్తుతించాలి.

**ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీపతి**
**ధీనామ విత్రయవతు గణేశాయనమః**
**సరస్వత్రై నమః శ్రీగురుభ్యోనమః**

- సర్వసిద్ధులను నిర్విఘ్నంగా సిద్ధింపచేసే గణపతిని, సత్యధర్మములో కూడిన మా వాక్కును సుస్పష్టముగా పలికించమని ఆ వాగ్దేవిని, మమ్మీ వైదిక మార్గములో నడవమని బోధించిన గురువులను ప్రార్థిస్తూ, ఆ రోజు బ్రహ్మోపదేశంలో గాయత్రి మంత్రమును ముమ్మారులు చెవికెక్కేట్టు చెవిలో పలికించే, తండ్రికి (ఆయనే బ్రహ్మోపదేశం చేసే గురుడు - ఆయనకు నమస్కరించి, నమత్రా భావంతో శ్రవణం చేయాలి మంత్రద్రష్టలైన మునివరేణ్యుడు విశ్వామిత్రునికి, మంత్ర రూపిణియైన సావిత్రి - ఆమెయే గాయత్రి ఆమెను మనసా వాచా, కర్మేణా స్తుతించాలి.

ఈ గాయత్రీ మంత్రాన్ని త్రికాలముల్లో అనగా త్రి సంధ్యల్లో -

**బ్రహ్మరూపముదయే, మధ్యాహ్నంతు మహేశ్వరా!**
**సాయధ్యాయే త్స దా విష్ణుం! త్రి మూర్తించ దివాకరః**

అని ప్రత్యక్షదైవమైన సూర్యుణ్ణి ప్రార్థిస్తూ ఆయు రారోగ్యములకై ప్రార్థించాలి. వైదిక వాఙ్మయంలోకల సకల విశ్వ పంచాత్య ప్రార్థనమంతా ఉపనయనములో ఉన్నది. ఇది నాలుగురోజుల అనుష్టాన కార్యక్రమం - నాలుగు అరగంటల్లో పురోహితులు జరిపించేస్తున్నారు.

తండ్రివలె, తల్లివలె, అన్న వలె- వేద ధర్మబద్ధుడైన గోటేటి నాగసాయి ప్రసాద్ తన కుమార్డు అశ్వథ్‌కు ఇతః పూర్వం అమెరికాలో తన అనుంగ గురువు విశ్వయోగి విశ్వంజీ, చిరంజీవికి గురూపదేశం చేసినప్పటికినీ, తాను పుట్టిన చెన్నై పురిటగడ్డపైన ఆ అనుంగు గురువు విశ్వయోగి విశ్వంజీ సమక్షంలో- బ్రహ్మమూర్తులైన పురోహితులు బంధు, మిత్ర జనుల మధ్య మే 13 ఉదయం - అక్షయ తృతీయ పర్వదిన పరువకాలంలో ఉపనయనం జరపటం-అతని సంకల్పాని కనువుగా నేల యీనినట్లు బంధుమిత్ర జనులు, నేనుండగ భయమేల అన్నట్లు అలిమేలు మంగా సమేత వేంకటరమణుడు, షిర్డీసాయినాథుని మూర్తులు వేదికను వేయివేల్పుల పండుగ కావించగా, ఉపనయనకాండ ఉత్ప్రేరితదైవం భానుడు కోటికిరణ భాసురుడై ఆశ్వీరదించడంతో, మనములు మనోరంజిత మందారముల్లా ప్రభాసించినవి. వటుడు చి॥ అశ్వథ్ అలనాటి వటుడు వామనమూర్తిలా కల్యాణమండపపు మూడు అంతస్థులలో కిక్కిరిసిన బంధుమిత్రజనుల ఆశీస్సులందుకున్నారు. విశ్వయోగి విశ్వంజీ, రాష్ట్ర గవర్నరు రోశయ్య ప్రత్యక్ష ఆశీస్సులందించగా, పుష్పగిరి సంస్థానాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యానృసింహ భారతీ స్వాములు వటువు అశ్వథ్ త్రికాల గాయత్రీ ఉపాసనానిమిత్తార్థమై రజత పల్లెరము, రజిత పాత్ర, రజిత ఉద్ధరిణి, పట్టుపీతాంబరములను పంపించడం పరమేశ్వర కృపగా వరలింది. ●





# వ్యాస మహర్షిచే రచింపబడిన మహాభారతం అంటే మనకు ఎందుకింత ఇష్టం?

– కె.మల్లికార్జున, బళ్లారి

మహాభారతం వ్యాసమహర్షిచే రచింపబడిన మహాగ్రంథము. అందులో కురుపాండవుల కురుక్షేత్ర సంగ్రామం, భగవద్గీత, విష్ణు సహస్రనామం మొదలగు అంశాలను గురించి మనకు తెలుసు. అటువంటి మహా గ్రంథం మనకు ఈ నాటికీ ఎందుకు అంత ఇష్టం? అనే ప్రశ్న వస్తే దానికి సమాధానం–

ఈ కలియుగంలో ఆధునికత ఇంత పెరిగినా, నాగరికత ఇంత ముదిరినా, రకరకాల సాహిత్యాలు ఎన్ని వచ్చినా, ఎన్నో సాహిత్య ప్రక్రియలు వృద్ధి పొందినా, మహాభారతం అంటే ఈనాటికీ మనకు ఎందుకింత ఇష్టం? ఘుమఘుమలాడే నేతితో అప్పుడే కాల్చి తీసిన కరకర లాడే గారెలు తినాలంటే ఎంత ఇష్టమో, అనేక హావభావాలతో ముఖాన్ని మాటిమాటికీ అద్దంలో చూసుకోవాలంటే ఎంత ఇష్టమో, మహాభారతాన్ని వినాలన్నా, చదవాలన్నా మనకు అంత ఇష్టం.

మహాభారతం మంచి చెడులతో కూడిన మనిషి కథ. పేరుకు ధృతరాష్ట్ర కురువంశ రాకుమారుల కథే, అయినా, రకరకాల మనస్తత్వాలతో మన చుట్టూ ఉన్న మనుషుల కథ. మానవ జీవితానికి అద్దం పట్టే కథ.

అంతేకాదు, అహంకార మమకారాలు అంటే **నేను – నాదీ** అన్న భావనతో మానవ స్వార్థం ధర్మ విరుద్ధంగా ప్రవర్తిల్లితే, వ్యక్తి ఎంత దారుణంగా జీవితంలో పతనమౌతారో, అలా కాకుండా ధర్మబద్ధమైన స్వార్థంతో జీవితం సాగిస్తే, చివరకు ఎంత ఉన్నత స్థితిని అందుకొంటాడో మానవాళికి తెలియజెప్పే కథ. వ్యక్తి ఉన్నతికి సుఖశాంతులకు, సమాజ ప్రగతికి, అవసరమైన ధర్మాన్ని, ధర్మ సూక్ష్మాలను మాన జీవితానికి సమన్వయించి రసమయంగా చెప్పే కథ. మానవజీవిత మహా ప్రస్థాన కథ. మన వేద విజ్ఞానానికి సంస్కృతికీ పెద్ద భాండాగారంగా నిలిచిన కథ.

అలాగని మహాభారతం ఒక మహాకవి కల్పించి వ్రాసిన కథకాదు. అది వాస్తవికతా మనోహరమైన కథ. ఒకనాటి సామాజిక కథ, వ్యాసమహర్షి కూడా ఒక పాత్ర నిర్వహించిన కథ. మానవజీవితంలో ముఖ్యభాగమైన రాజ్య పంపకం, మితిమీరిన మానవ స్వార్థంతో పరిష్కారము సాధ్యం కాని ఒక విషయం సమస్యగా మారి, ప్రళయభయంకరమైన మారణహోమానికి దారితీసిన కథ మహాభారత యుద్ధం. లోకంలో నేల పంపకం, నీటి పంపకం, ఆస్తి పంపకం, అధికార పంపకం ఎక్కడ, ఎప్పుడు సమస్యగా మారినా 'పోరు నష్టం పొందు లాభం' అని మానవ జాతిని హెచ్చరించే కథ. సర్వసంగ పరిత్యాగాలతో, ఆత్మతత్వాలతో ఆధ్యాత్మిక ప్రబోధాలతో నివృత్తి ధర్మాన్ని మనిషినెత్తి కెక్కించి ఒకేసారి భువి నుండి దివికెగురమని చెప్పకుండా ప్రవృత్తి ధర్మ ప్రాధాన్యాన్ని, ఐహిక జీవిత ప్రాముఖ్యాన్ని అర్థ, కామాల అవసరాన్ని గుర్తించి, ధర్మబద్ధంగా మానవుడు అర్థకామాలు అనుభవిస్తే అతడు ఉన్నతోన్నతమైన ఆముష్మిక స్థితిని ఎలా అందుకుంటాడో, ధర్మవిరుద్ధంగా అర్థకామాలు అనుభవిస్తే ఎంత దారుణమైన పతనాన్ని పొందుతాడో ప్రపంచానికి తెలియజెప్పే కథ.

అలాగే మహాభారతం అంశం ఎవరో ఒక మహాశిల్పి చెక్కిన చలనం లేని శిల్పాల వంటిది కాదు. ఆ పాలు రక్త మాంసాలతో రకరాల మనస్తత్వాలతో మనతోపాటు సమాజంలో జీవించే మనుషులు, శకునులు, శల్యులు, సైంధవులు, కీచకులు, బకాసురులు, ధృతరాష్ట్రులు, దుర్యోధనులు – అన్ని యుగాల్లో, అన్ని జాతుల్లో, అన్ని దేశాల్లో అగుపించే వ్యక్తులు ఈ కథలోనివారే.

మహాభారత సన్నివేశాలు కూడా ఎవరో ఒక సమర్థుడైన చిత్రకారుడు గీచిన చిత్రాల వంటివికావు. అవి ఎప్పుడైనా ఎక్కడైనా మానవ సమాజంలో జరిగే సంఘటనలు, గృహదహనాలు, రాజకీయ హత్యలు, జూదాలు, మానభంగాలు, అజ్ఞాత వాసాలు, శల్యసారథ్యాలు అప్పుడేకాదు, ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. ఇవన్నీ ఎప్పుడూ ఉంటాయి.

ఇక మహాభారత సందేశం ఏమంటే – అదొక ఊకదంపుడు నైతికోపన్యాసం కాదు. ఆచరణ సాధ్యం కాని ఆధ్యాత్మిక ప్రబోధమూ కాదు. నేలవిడిచిన తత్త్వోపదేశాల సాము అంతకంటే కాదు. మానవుడు తనలోని పశుత్వాన్ని క్షాలన చేసుకోవడానికి, రాక్షసత్వాన్ని రూపుమాపుకోవడానికి, మానవత్వాన్ని పండించుకోవడానికి దివ్యత్వాన్ని వెలిగించుకోవడానికి ఉత్తమ సాధనాలుగా ఉపకరించే ఆరణ సాధ్యులైన అనేక ధర్మాలను, ధర్మసూక్ష్మాలను వాటి అద్వైత స్థితిని, కథాత్మకంగా మానవజీవితానికి సమన్వయించి రసాత్మకంగా మన మనస్సును ఆకర్షించేటట్లు చెప్పిన సందేశం. మహాభారత సందేశం. మానవుడు భువి నుండి దివికి చేరుకోవడానికి ఊతగా ఉపకరించే ఉత్తమోత్తమ ధర్మ సందేశం.

మహాభారత ధర్మతత్వానికి, మానవజీవితానికి జీవిత పరమార్థానికి నిలువెత్తు అద్దం. మానవ జీవిత మహాప్రస్థానం. మహాభారతంలో మనలను మనము చూసుకోవచ్చు. మనచుట్టూ ఉన్న వాళ్లందరినీ చూడవచ్చు. మానవ జీవితాన్ని అన్ని కోణాల్లో చూసి అవగాహన చేసుకోవచ్చు. ఆనందించవచ్చు. అ మహా గ్రంథాన్ని అధ్యయనం చేసి మనము మంచి వ్యక్తులుగా మారవచ్చు. మానవజీవిత పరమార్థాన్ని ధర్మతత్వాన్ని అర్థం చేసుకొని మనల్ని మనం ఉద్ధరించుకోవచ్చు.

అందరికీ మహాభారతం అంటే ఇప్పటికీ మనకు ఇంత ఇష్టం. అందేకాదు. మనిషి మనిషిగా ఉన్నంత కాలం, అతడు తన జీవిత మహాప్రస్థానం సాగి ఉన్నంత కాలం, ఈ మహాగ్రంథం మీద ఇష్టం అందరికి ఇలాగే నిలిచి ఉంటుంది.

## ఎందుకో దిగజారిపోతున్నాం! హిందూత్వంలో సమత్వం ఉన్నది కాబట్టే అన్యమతాలు మనకన్నా విలువలతో బ్రతుకుతున్నాయ్!!

1. అంటరానితనం అనేది హిందూత్వంలో పుట్టలేదు. ఇది రాజకీయ పులుం.
2. సెక్యులర్ అనే పదం 1976సం ॥ములో ఎమర్జన్సీ కాలంలో పుట్టింది. అంతక్రితం భారతదేశం సెక్యులరిజం కాదా? బాబా భాయ్ అంబేద్కర్ రాజ్యాంగ రచయితల్లో ఒకరు కదా! అన్యాయాన్ని హర్షించేవాడా!
3. అమెరికాలో 84 శాతం క్రిష్టియన్ జనాభా, భారతదేశంలో 82 శాతం హిందూ జనాభా. అమెరికాలో అందరూ సమానతలు పాటిస్తారు. మైనారిటీ బుజ్జగింపులుండవు. ఈ జాడ్యం హిందూ దేశంలో ఉన్నది. హిందువులను కాషాయం అంటూ ఇనుప పాదాలతో త్రొక్కివేస్తున్నారు. న్యాయమా?
4. భారతదేశంలో మైనారిటీలకుండే మెజారిటీ ఉద్యోగాలు హిందువులకు లేవు. ముస్లిములు రాష్ట్రపతులయ్యారు. క్రిస్టియన్లు వివిధ హోదాల్లో ఉన్నారు. సినిమా, సాంస్కృతిక రంగాల్లో వారిదే పైచేయి– అలాటపుడు వర్ణ వివక్షతకు తావు ఎక్కడ ఉంది? దళితులనే వివక్షత ఎక్కణ్ణుంచి వచ్చింది? ఈ దళిత పద సృష్టికర్తలు దగాకోరు రాజకీయ నాయకులే! హరిజనులకు సహకార సంఘాలు ఏర్పాటు చేసి, గాంధీజీ, ఆంధ్రకేసరి పంతులు, అనంతశయనం అయ్యంగార్ పొట్టి శ్రీరాములు వంటి వైశ్య, బ్రాహ్మణులే కదా!

– ఇంకా ఇంకా ఇంకిపోని దురభిప్రాయాలను సమయం వచ్చినప్పుడు చెప్పుకుందాం!!

## రమణారెడ్డి నారద పాత్ర

'చెంచులక్ష్మి' చిత్రంలో రేలంగి నారదుడి వేషం వేయగాలేనిది, 'పార్వతీ కళ్యాణం'లో రమణారెడ్డి నారద వేషం వేస్తే యేం అనే ఆలోచన ఆ చిత్ర దర్శకుడికి వచ్చింది. వేయవచ్చు కానీ రమణారెడ్డిని బొమికల గూడుతో నారదునిగా దర్శనం చేస్తే హాస్యం సంగతి అలా వుంచి జనం జడుసుకునే ప్రమాదం ఉందని అందరూ సలహా చెప్పారు. దర్శకుడు మాత్రం రమణారెడ్డే ఆ వేషం చెయ్యాలని పట్టుబట్టి జుబ్బా తొడిగించి మరీ ఆ వేషం ధరింపచేశారు. అలా జుబ్బా ధరించిన నారదుడిని ఒక్క 'పార్వతీ కళ్యాణం'లోనే మనం చూడగలం.



# విద్యాప్రకాశానందులు మరో వందేళ్ళ కీర్తిని పొందేలా శత సంవత్సర వసంత బ్రహ్మోత్సవాన్ని శ్రీ విద్యాస్వరూపానందగిరి జరిపారు!!



కొట్టుమిట్టాడుతున్నవారిని భగవచ్చింతన దిశగా భక్తా నువర్తనులను కావించ డమా– అనే ఆలోచన ఉత్పన్నమైనట్టు ఉత్తమ మార్గం జగదీశుని గీతాప్రబోధన మనే నిర్ణయానికి వచ్చి, కార్యోన్ముఖుడైన ఉత్తముడు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి. మేరు దిగ్భాగమునగానీ, మేరు ఉత్తర భాగమున గానీ– ఆయనకు సముదు లేడని పించినా, అధికుడున్నాడని చెప్పే ప్రసక్తి లేదు! వేద ఘోషలే తక్క వేషభాష లెరుగని ఆ నిరాడంబర, నిస్స్వార్థ యోగి జనారణ్యంలో జనులు భగవదాసక్తి, భగవత్ప్రేరణం, భగవదైక్యంలో పునీతం కావాలంటే 'భగవద్గీత' బోధన మొక్కటే సరియైన సంజీవనీ మంత్రమని తలిచారు. గీతామకరందాన్ని తాను జుర్రుకుని, జనులచే జుర్రింపచేయడంలోనే మనసా, వాచా కర్మణా తాను నిమగ్నం కావాలనే యోచనం చేసారని ఈ చిన్న మనస్సు విశ్వాసం.

శుకుడు ఏ విధంగా ఏడు రోజుల్లో పరీక్షిన్మహారాజుకు శ్రీభాగవత బోధనం చేసి, ముక్తి పొందడానికి కారకుడయ్యాడో, అలానే 'భగవద్గీత'ను మనసున ఔపోసన బట్టి, లక్షలకొద్దీ పరీక్షితుల ముక్తిపథానికి స్వామి మార్గదర్శనం చేసారు. ఎంతగా బంగారాన్ని పుటం వేసి, ఆయుర్వేద మందును తయారుచేసి నప్పటికినీ, దానిని మ్రింగించ దానికి పటికబెల్లంపొడీ, తేనె వంటి తీపిదనముల వంటి అనుపానములతో మ్రింగించవలెనో, అలా జగద్గురువుల





# శిష్యుడు అవిశ్వాసతో బ్రతకడంలో స్వారస్వత ఉన్నది! గురువిశ్వాసంతో బ్రతకడంలో పరమార్థకత ఉంది!!

మలయాల స్వామివారి నుంచీ విద్యా ప్రకాశనందగిరి స్వామీ, విద్యా ప్రకాశానందగిరి స్వామీ నుంచీ విద్యా స్వరూపానందగిరి స్వామీ మార్గదర్శనం చేసిన సేవలే గురు పారమార్థికతను పెంచే సేవలుగా నిలిచాయి. ఏదైతే గురుడు తపస్సాధనగా, ప్రజాను కూలమైన, సులభసాధ్యమైన, సునాయసకరమైన సునీతకరమైన, సుస్సులభకరమైన గీతామార్గదర్శనం చేసారో– అలాంటి మార్గదర్శనమే ఒకరిని మించి మరొకరు చేయడాన్ని సునిశితంగా గమనిస్తూన్నపుడు వ్యాస, శుకులే తిరిగి జన్మించారా అన్న ఆలోచనం ధృఢమవుతుంది.


గురుశిష్యుల సంబంధం తండ్రీ తనయుల వాత్సల్యముల్లా పెనవేసు కున్నట్లున్నప్పుడే మంచి గురువుకు మంచి శిష్యుడు లభిస్తాడు. వ్యాసునికి శుకుడు (సు)కుమారుడు కావడం ఎంతగా నొప్పెనో, శుకునికి వ్యాసుడు తండ్రి కావడం అంతగానే ఒప్పింది. ఇంకనూ విశదపరచాలంటే అదీ తండ్రీ కొడుకుల సం బంధం కన్నా అధికమైనది.



సన్యసించిన వారి నిరాడంబరత విద్యా స్వరూపానందగిరిలోనే చూడాలి

గీతను అలాటి మధుర మృదుల, మంజుల, మకరందముల వంటి అనుపానములను మిశ్రమించి జనగనయెదల్లోకి ఎక్కించారు.


గ్రంథస్థం చేసిన 'గీతామకరందము'ను గళము నుంచీ స్వరపరచిన గీతా సప్తాహములు, గీతాయజ్ఞముల్లోని వారి జ్ఞానగీతాసారం విన్నవారికి గీతామకరంద మాధుర్యం అవగతమవుతుంది. కురుక్షేత్ర సంగ్రామం నెపంగా, అర్జునుని మార్గంగా చేసుకుని, కనువిప్పు కలిగించి, కురుక్షేత్రం యుద్ధ క్షేత్రంగా కనిపించినచూ ధర్మక్షేత్రమెలా అయిందో, శ్రీకాళహస్తి పొలిమేరల్లో స్థాపించిన శుకబ్రహ్మాశ్రమం, ధర్మక్షేత్రమయిందంటే శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి వారి అకుంఠిత కృషీ, ఈనాటి వారి శిష్యులూ, ప్రస్తుత పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానంద గిరివారి అపూర్వ, అనన్య, అమేయ, అద్వితీయ, అకుంఠిత, అంకిత కృషియనే చెప్పవలెను.



శ్రీమాన్ చిన్నజీయర్ స్వామి వారితో శ్రీ విద్యాప్రకాశానందులు

ఇక్కడ తపోధనుడైన మలయాళ స్వాములవారు వ్యాసునిపై గల అచంచల భక్తితో వ్యాసాశ్రమమును నెల కొల్పి, ఎందరో శిష్యులను భాగవత ప్రపంచానికి కందించారు. స్వాముల వారే శుకునిలా సకల భగవద్గీత సారాంశాన్నీ ఔపోసన పట్టారు. కొంత కాలం తపస్సు చేశారు. తపస్సుతో తను ముక్తుడు కాగలడుగానీ, తన ముక్తితో తానొక్కడే తరించ డమా, అజ్ఞానంబుధిలో

జగద్గురువైన గీతాచార్యునిలో ఆయన అర్జునునికి ప్రవచిం చిన గీతలో ఎన్ని జ్ఞానానంద వివేకాది సుగుణములు, సూక్తి ముక్తావళులు మూర్తీభవించి ఉన్నవో శ్రీ విద్యా ప్రకాశా నందగిరి స్వాములవారి గీతా మకరందం'లో కరతలామలక మైన సుందర మాధుర్యం మేళవించారు. ఆత్మానంద మకరందం ఉన్నందునే ఆ గ్రంథం, ఆ గ్రంథ మకరందం చిన్నపిల్లవాని నుంచీ వయో వృద్ధునివరకూ హృదయా లను హత్తుకున్నది. బోధిం చిన కృష్ణుడుగానీ, శ్రవణం



శ్రీ జయేంద్ర సరస్వతితో విద్యాప్రకాశానందులు

చేసిన పార్థుడుగానీ అంతగా పులకిత పూర్ణ సంతోషం పొందిరో లేదో నేనెరుగను కానీ, విద్యాప్రకాశానందగిరి స్వామివారు పెదవి విప్పుతూనే తన్మయత్వంలోకి వెళ్లిపోయేవారు. వారు బాహ్య ప్రపంచంతో సంబంధం పెట్టుకొనేవారు కారు. వారి ముందు ఆ గోవర్ధనగిరి ధారే సాక్షాత్కరించినట్లు, శ్రోతల్నే బ్రహ్మ స్వరూపులుగా చూస్తూ, అనర్గళంగా గీతామృతమును గ్రోలుతూ ప్రేక్షకుల్ని తన్మయుల్ని చేయడానికి సందర్భయుక్తోక్తుల్ని చెబుతూ, తనవలె వారిని తనువు పులకింపచేస్తూ, చిత్త అన్యధామాయత్తం గానీకుండా యావత్ర్శోతల చిత్తమునూ పరమాత్మ వైపు మళ్లించే శక్తి యీ అభినవ గీతా చార్యులొక్కరిలోనే ఉన్నది. **ఎత్తిపాడుము గళమెత్తి పాడుము నీలమేఘశ్యాముని పలుమారులు పలు తెఱగుల జ్ఞానముక్తినిచ్చే మోక్ష సామ్రాజ్యాధినేతను యతివరా గళమెత్తి పాడుము, గరళము గ్రక్కే మనసులందును అమృత మొలికించే మురళీధరతత్వం మోదమప్పే స్థితి కల్గించుము** అన్నట్టు విద్యా ప్రకాశగిరుడే ఎందరో కౌంతేయులను మనమున భగవదామృతమును వర్షింపజేసిన ఆ అవధూత యతీశ్వరుడు, బ్రహ్మజ్ఞాని, సురచిరమందహాసుడై, వందేళ్లు ఉత్సవమును దృశ్యాదృశ్యంగా వీక్షిస్తున్నట్టు నాకనిపించింది.

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వంటి సాహితీ స్రష్ఠ మహాకవి పుంగవులు అనేక సంస్థానములందు విజయ పత్రాలందిన తిరుపతి వేంకట కవులు తనను శిష్యునిగా చేసుకోవడం గురువులకే గౌరవమని వాక్రుచ్చినట్లు,




శ్రీ విద్యాప్రకాశానందగిరి శ్రీ మలయాళ స్వాములకే గౌరవమాపాదించారని, చెప్పాలి. వేలకొలదీ భక్తజనం, మహామండలేశ్వరులు, అష్టోత్తర సంఖ్యాతీతంగా వచ్చిన సాధువులు, పీఠాధిపతులు, అపరగీతాచార్యులు గీతామకరంద మాధుర్య మందారులు అరవింద దళాయతాక్షులు (జ్ఞానదృష్టులు) శ్రీవిద్యా ప్రకాశానంద గిరి స్వాములకు శ్రీ మలయాళస్వామి గురువులు కావడం గురువుకెంత ఔన్నత్యమో యని పొగడడం చూచి, నా మనం వర్తమానంలోకి వచ్చేసింది.

ఇంత ఘనంగా, గరిష్టమైన మనసుతో, అత్యంత గురుభక్తితో పృథ్వి వాయురాకాశముల్లోని అదృశ్య దేవతలు సహితమూ ఆనందించేట్టుగ, అతి నిరాడంబరుడు, ఏ పటాటోపములూ, జిమికీలు ఎరుగని వర్ధమాన పీఠాధీశుడు విద్యా ప్రకాశానందగిరి శిష్యవరేణ్యుడైన శ్రీ విద్యా స్వరూపానందన గిరి స్వామి వారి కొల్లాయికట్టుతో, వెనుక ఏ అట్టహాసములు వందిమాగధులూ లేకుండా, అంకిత భావంతో గురువుగారి శతవసంతోత్సవమును నభూతో నభవిష్యతిగా జరపడం కనినవారికి, శ్రీ స్వరూపానందగిరి స్వామివారు శ్రీ విద్యా ప్రకాశానందగిరి శిష్యుడు కావడం గురువు చేసుకున్న మహద్భాగ్యం అని చెప్పడం అతిశయోక్తి కాదు.

## అపర గీతాచార్యుడు శ్రీ విద్యాప్రకాశనందగిరి స్వామియని చెప్పడం అత్యుక్తి కాదు.

## శత సంవత్సర్జయంతోత్సవములు అయిదు రోజులు అత్యంత వైభవంగా జరిగాయ్!



శ్రీ స్వామివారి చిత్రపట ఊరేగింపు శ్రీ శుకబ్రహ్మాశ్రమ రోడ్డులో పూజ్యశ్రీ విద్యాస్వరూపానందగిరి స్వాములవారు, పూజ్యశ్రీ దండి నిర్మలానందస్వాములవారు, శ్రీ శాంతారాంపవార్ గారు, అంజూరు శ్రీనివాసులుగారు, శ్రీ రత్నంరెడ్డి ప్రభృతులు



తేరు వీథిలో పూజ్యశ్రీ విద్యాస్వరూపానందగిరి స్వాములవారు, పూజ్యశ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు, శ్రీ అంజూరు శ్రీనివాసులు గారు, శ్రీ కోలా ఆనంద్‌గారు, శ్రీ అంజూరు బాలసుబ్రహ్మణ్యం ప్రభృతులు

ఆంధ్రదేశంలో అనన్యమైన అపూర్వమైన అద్వితీయమైన గీతాప్రచారం చేసిన గురుదేవులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారి శతజయన్త్యుత్సవాలు విజయనామ సంవత్సర చైత్ర బహుళ తదియ నుండి (28-4-2013) ప్రారంభమై చైత్ర బహుళ సప్తమి (02-05-2013) వరకూ ఆనందప్రదంగా ఎందరో స్వామీజీల హర్షాతిరేకంతో ఎంతో ఎంతో ఆనందంగా జరిగి శ్రీకాళహస్తి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన బ్రహ్మోత్సవంగా జరిగాయి. శ్రీకాళహస్తిలోని విద్యా ప్రకాశానంద నగరిలోని శుకబ్రహ్మాశ్రమం సాధుసజ్జనులతో కుంభ మేళాను తలపింపజేసింది. పూర్వపు రోజు సాయంకాలం పూజ్యగురుదేవులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి పెద్ద చిత్రపటం అలంకరింప బడిన రథంపైనుండగా ముందు పదిజతల మంగళవాయిద్యాలు, మేళతాళాలు మ్రోగుచుండగా, స్కౌట్స్ బాలభటులు, కాషాయరంగు ప్రణవ పతాకాలను పట్టి నడువగా, 108 మంది పునీత స్త్రీలు 108 కలశాలను తలపై నిడుకొని హరినామభజనలతో నడవడం, పళ్లెరములలో దీపాలు, పుష్పాల హారతులతో ఎందరో మహిళామాతలు స్తోత్రాలు చేయుచూ రాగా, యతిపుంగవులు, పురప్రముఖులు దాదాపు వెయ్యిమంది వెంట నడువడం ఆశ్రమం నుండి బయలుదేరిన ఊరేగింపుటుత్సవం పట్టణ ముఖ్య నాల్గు వీథులు (శ్రీకాళహస్తీశ్వరుడు వేంచేయు నాలుగు వీథుల)లో వూరేగి రాత్రి 8 గంటలకు ఆశ్రమం చేరడం, ఇంతటి భక్తి రసాత్మక ఊరేగింపు పట్టణ చరిత్రలోనే ప్రథమమని ప్రజలు జేజేలు పలికారు.

కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ జయేంద్రసరస్వతి స్వాములవారు 28వ తేదీ ఉదయం 9 గంటలకు అఖిల భారత సాధు సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ప్రవచనం చేశారు. తత్పూర్వం 5 గంటలకు ముంబాయి సన్న్యాసాశ్రమాధిపతులు ఆచార్య మహామండలేశులు పూజ్య శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వరానందగిరి స్వాములవారిచే ప్రణవ పతాకావిష్కరణతో శతజయన్త్యుత్సవం ప్రారంభమైనది. రోజూ ఉదయం సాధుసమ్మేళనం, సాయంకాలం అఖిల భారత భగవద్గీతా జాతీయ సదస్సులు అయిదు రోజుల పాటు జరిగి వేదికనలంకరించిన సాధువులు ప్రయాగలోని కుంభమేళాను తలపింపచేసారు. జాతీయ సదస్సులలో పదిమంది పీఠాధిపతులు, ముగ్గురు ఆచార్య మహామండలేశ్వరులు, ముప్పయి రెండు మంది విద్వాంసులైన



సన్నిధి వీధిలో పూజ్యశ్రీ స్వామిజీలు, కోలా ఆనంద్ ఆదిగాగల పురప్రముఖులు




స్వామి ఆరాధనలో గిరిజన బాలురకు సన్మానం

ఆశ్రమాధిపతులు, మఠాధిపతులు, మహాత్ములు, మాతాజీలు పాల్గొని ప్రవచనలు చేయడం, సూతాశ్రమంలోని మునుల సభా అన్నంత ప్రాముఖ్యతను గొనితెచ్చింది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ముంబాయి, షోలాపూర్, తమిళనాడు చెన్నై, కర్నాటక బెంగుళూరు, కోలారు, బళ్ళారి, బీదర్ జిల్లాల నుండి పశ్చిమ బెంగాల్ ఖర్గపూర్, చత్తీశ్ఘడ్ రాయపూర్ వగైరా పట్టణాల నుండి, మధ్యప్రదేశ జంషడ్పూరు, భిలాయ్ల నుండి, హరిద్వార్, ఋషికేశ్, కాశీ, అయోధ్య, మధుర నుండి వేలాది మహాత్ములు, భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని శత జయన్త్యుత్సవాలకు ఒక పరిపూర్ణతను కలుగజేశారు. ప్రతిపూటా ఏడు వేలమందికి పైగా అన్న సమారాధనం జరిగింది.

శ్రీకాళహస్తిలోని కళ్యాణమండపాలు, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం యాత్రీకులకు వసతి గృహాలు, పట్టణంలోని పలు పాఠశాలలు, ఛాత్రావాసాలు భక్తుల నివాస సౌకర్యాలు కల్పించారు. అనేక లాడ్జీల వారు కన్సెషన్ ఛార్జీలతో గదులనిచ్చారు. ఇలా రెండువేల మందికి పట్టణంలో వసతులు కల్పించగా, దాదాపు అయిదువందల మంది ఆశ్రమంలోనే వుండాలని, షామియానాల చెట్లనీడలో నివసించారు. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మరక్షణ పరిషత్తువారు పది లక్షల ఖర్చుతో సభా పందిరిని, మైక్లను, విద్యుద్దీపాలం కరణను కావించిన తీరు సౌరు చూచినపుడు ఆకాశంలోని సూర్య చంద్రులతోబాటు నక్షత్రమండలాన్నే వేదికకు ఆచ్ఛాదనంగా దింపివేసారా యనిపించింది. ఎనిమిదివేలకు పైగా వేసిన కుర్చీలలో మహాత్ములతో, భక్తులతో నిండి ఇరుపక్కలా నిలబడిని భక్త సందోహం కన్నులపండుగ కావించినది. ఈ 5 రోజులు దాతలు ఔదార్యంతో భోజనాది ఏర్పాట్లు వసతులు చేయగా మహాత్ముల ప్రసంగాలతో ప్రజలు, శ్రోతలు ఆధ్యాత్మిక ఆనందసాగరంలో మునిగి తేలారు. సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటిరోజు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' అధినేత పూజ్యశ్రీ రవిశంకర్ గురూజీ ముఖ్య శిష్యులు శ్రీ సూర్యపాదస్వామీజీ బృందం భక్తిగీతాలాపనలతో జనులను దివ్యలోకాలకు గొనిపోయారు. రెండవ రోజు సుప్రసిద్ధ వయోలినిస్టు డా॥ ద్వారం లక్ష్మిగారు తన భక్తిరంజని పాటలతో శ్రోతలను అలౌకికానందంలో ముంచెత్తారు. మూడవరోజు చిరంజీవులు హర్షిత, సంయుక్త, హర్షితానాయుడు భారతీయ నృత్యంతో ప్రేక్షకులను తన్మయులను కావించారు. నాల్గవరోజు స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితివారు, ఐదవనాడు ప్రజ్ఞాచక్షు శ్రీ సాంబయ్య సూరదాసు (ఈదర) గారు తమ భజనలతో భక్తివాతావరణాన్ని సభామందిరంతోపాటు శ్రీకాళహస్తి వాసులను సహితమూ శ్రవణింపజేసారు.

శ్రీకాళహస్తి మునిసిపాలిటీవారు పరిసరాలను చాలా పరిశుభ్రంగా వుంచారు. ఎందరో వదాన్యుల ఆర్థిక సహకారంతో పురప్రముఖుల అండదండలతో, పీఠాధిపతులు, మహామండలేశ్వరులు, మఠాధిపతులు, ఆశ్రమాధిపతుల ప్రవచనాలతో శ్రీ శుకబ్రహ్మాశ్రమం ఒక దివ్యసాకేతమై, ఒక దక్షిణ కైలాసమై, కలిగయుగ వైకుంఠమై, శ్రీ గురుదేవుల శత జయన్త్యుత్సవాల్ని అత్యంత వైభవోపేతంగా అత్యానందం కలిగించాయి. పత్రికలవారు, మీడియా, టివి ఛానళ్ళు ఉత్సాహకరంగా ఉత్సవాల ప్రసరణకు మూలవిరాట్టులయ్యారు.

ఈ శతజయన్త్యుత్సవాలు విజయవంతంగా జరుగడానికి ఒక సంవత్సరంగా ఒంటికాలుపై నిలిచి అన్నీ తానై చేసిన శ్రీ విద్యా స్వరూపా నందగిరి స్వామివారు, వారికి వెన్నుదన్నుగా ఉత్తరాధికారి సంపూర్ణానంద స్వామిగారు నిలిచారు. ఈ శతజయన్త్యుత్సవాలను ఇంత జయప్రదం కావడానికి తమ ఇంటిలోని శుభకార్యక్రమంగా తలచి ఎందరో కార్యకర్తల కృషి కారణం. **దేవుని పెండ్లికి అందరూ పెద్దలే** అన్నట్లు జరిగిన ఈ ఆనంద మహోత్సవంలో మహిళామతల్లుల కృషి మరువరానిది. సమాపనోత్సవంలో శ్రీకాళహస్తి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ రామచంద్రమూర్తి ఉపన్యాసం ఆహూతులను కదిలించి వేసింది. వారి పక్కన తోడిపెళ్లికొడుకులా ఉన్న గోటేటి శ్రీరామారావును సత్కరించడం విద్యాస్వరూపానందగిరుల ఔదార్యతను చూపింది. ●

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**





# శ్రీ భగవద్గీతా మకరందం!



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

83

## పదమూడవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

15\. సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ.
16\. బహిరన్తశ్చ భూతానామ్ అచరం చరమేవ చ
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికే చ తత్
17\. అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ.
18\. జ్యోతిషామపి తజ్జ్యోతితమసః పరముచ్యతే
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్.

**వ్యాఖ్య:-** ఈ శ్లోకములందు జ్ఞేయమగు పరబ్రహ్మమెట్టిదో వివరముగ తెలుపబడినది. 'జ్ఞానగమ్యమ్' అని చెప్పుటవలన ఆ జ్ఞేయ స్వరూపము పైన దెల్పిన జ్ఞానగుణములు గలిగియున్నప్పుడు మాత్రమే లభ్యమగునని స్పష్టమగుచున్నది. కర్మ మార్గమునుగాని, భక్తిమార్గమును గాని, ధ్యానమార్గమునుగాని దేనిననుసరించినప్పటికిని, తుద కందరును ఈ జ్ఞేయస్వరూపమగు పరమాత్మనెఱింగియే ముక్తిని బడయవలసి యుండును. కాబట్టి ముముక్షువు జ్ఞానగుణముల సముపార్జనతోబాటు ఈ జ్ఞేయస్వరూప మననముకూడ గావించుచుండవలెను.

వాసనాక్షయముతోబాటు తత్త్వజ్ఞానమున్ను గలిగియుండవలెనని అర్థము. సాధ్య వస్తువును గూర్చిన పరిజ్ఞానము, సాధన రెండును ఉండవలెనని భావము. గీత యొక్క సారము, గీత యొక్క ధ్యేయము, లక్ష్యము ఈ జ్ఞేయ (పరబ్రహ్మ) తత్త్వమే కావున సాధకులీ శ్లోకము యొక్క అర్థమును లెస్సగ భావించుచు తాము కూడ అట్టి పరబ్రహ్మ స్వరూపులేయని చింతించుచు తమ చిత్తములను ఆ జ్ఞేయ బ్రహ్మము నందు లీనమొనర్చి, బ్రహ్మ స్వరూపులే అయి ప్రకాశించులాగున ప్రయత్నించవలెను. అదియే జీవిత పరమావధి.

అసక్తమ్ = దృక్ స్వరూపమగు ఆత్మ దృశ్యమును ఏమాత్రము అంటకనున్నది.

'బహిరన్తశ్చభూతానామ్' – భగవంతు డెచట కలడు? అను ప్రశ్న కిచట సమాధాన మొసంగబడినది. సమస్త చరాచర ప్రాణి కోట్ల యొక్క వెలుపల, లోపల గూడ పరమాత్మ యున్నారని యిచట స్పష్టీకరింపబడినది. కావున జనులు తాము జేయు పాపపుణ్యములను భగవానుడు అతిసమీపముగనే యుండి చూచుచున్నారని యెఱింగి పాపకార్యములను చేయరాదు.

'అచరం చరమేవ చ' – ఒకే వస్తువు కదలుచును, కదలికయు నెట్లుండ గలదు? స్వప్నములో మనుజుడు స్వప్న లోక దృష్ట్యా కదలుచున్నను వాస్తవముగ తన పడకపై కదలకనే పరుండియున్నాడు కదా! అట్లే స్వప్నతుల్యమగు ఈ జగత్తునందు ప్రాణికోట్ల రూపమున కదలుచున్నను వాస్తవముగ బ్రహ్మరూపమున నిశ్చలముగనే పరమాత్మ వెలయుచున్నారు. లేక, ప్రాణికోట్లలో చరములగు మనుష్య పశుపక్ష్యాది రూప ములతోను, ఆచరములగు శిలాపర్వతాదుల రూపముతోను వెలయుచున్నారనియు చెప్పవచ్చును.

'సూక్ష్మత్వత్తదవిజ్ఞేయమ్' – స్థూలాకాశము, చిత్తాకాశము, చిదాకాశము అని మూడు కలవు. ఇవి ఒకదానికంటె మఱియొకటి సూక్ష్మతరములైనవి. వీనిలో మూడవదియగు చిదాకాశమే జ్ఞేయమగు పరబ్రహ్మము. కావున అది అత్యంత సూక్ష్మమైనది. స్థూలదృష్టికి, ప్రాపంచకదృష్టికి, అజ్ఞాన దృష్టికి, అది గోచరింపదు. జ్ఞాననేత్రము చేతనే అయ్యది తెలిసికొనబడగలదు.

'అన్తికే చ తత్' – పరమాత్మ జనులకు అతిసమీపమున నున్నారని యిట తెలుపబడినది. కావున దండించు అధికారి చెంతనే యున్నాడని భావించి పాప కృత్యములెవ్వియు చేయరాదు.

'అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్' – వాస్తవముగ పరమాత్మ ప్రాణి కోట్లలో వేఱువేఱుగ లేరు. వారెన్నడును విభజింపబడి యుండలేదు. అవిద్య చేతనే అట్లు విభజింపబడియున్నట్లు గోచరించుచున్నారు. కనుకనే 'ఇవ' అను పదము ప్రయోగింపబడినది. కలశజలమందు, నదీజలమందు, సముద్రజలమందు సూర్యుడు వేర్వేఱుగా గనుపించినను బింబరూపమున వారు అవిభక్తముగనే యున్నారు కదా! అట్లే పరమాత్మయునని యెఱుంగవలెను. పుష్పమాలలో దారమువలె సమస్త భూతకోట్ల యందు అవిభక్తులై వెలయుచున్న ఆ పరమాత్మ నెఱింగి జన్మసార్థకత నొందవలెను.


'భూతభర్తృ చ, గ్రసిష్ణు ప్రభవిష్ణుచ' – పుట్టించువారు, పోషించువారు, లయింప జేయువారు పరమాత్మయే. సృష్టిస్థితిలయకారకులు వారే. బ్రహ్మ, విష్ణు, శివరూపములు మూడును వారివే. 'తమసః పరముచ్యతే' – ఈ బ్రహ్మాండము లన్నియు, మనస్సు, బుద్ధి, మున్నగునవియు తమస్సునందు – అనగా మాయయందు, అవిద్యయందు గలవు. పరమాత్మ ఆ తమస్సునకు ఆవలనున్నారు. కావున మాయామాలిన్యము లెవ్వియు వారినంటవు. ముముక్షు లీ ప్రకారముగా తమ యథార్థ స్వరూపబట్టి దోషరహిత పరబ్రహ్మమే యని సతతము భావించుచు, మాయా దోషములను దరికిజేరనీయక చూడవలెను. 'జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యమ్' – మొదటి జ్ఞానమునకు శుద్ధ చైతన్యమని అర్థము. రెండవ జ్ఞానమునకు అమానిత్వాది గుణము లని యర్థము. పరమాత్మకు జ్ఞేయమను నామధేయ మీ అధ్యాయమున నొసంగ బడెను. అనగా 'తెలిసికొనదగినది' అని అర్థము. ప్రపంచములో ఇతర వస్తువుల నెన్నిటిని తెలిసికొనినను, తెలిసికొనదగినదియగు బ్రహ్మమును తెలిసికొననచో అవియన్నియు నిరుపయోగములే యగును. ఏలయనిన, ప్రపంచ వస్తు జ్ఞానముచే జనులు జనన మరణ ప్రవాహమును తప్పించుకొను శక్తిని బడయజాలరు.

భగవానుడెట్లు పొందబడునను ప్రశ్నకు 'జ్ఞానగమ్యమ్' అని సమాధాన మొసంగబడినది. అమానిత్వాది జ్ఞానగుణములచే భగవంతుడు పొందబడునని యర్థము. కావున ఎవరైనను సరియే భగవానుడు తెలిపిన ఈ అమానిత్వాది సద్గుణసంపత్తి కలిగియున్నచో అతడు జ్ఞేయమును తప్పక పొందియే తీరును.

'హృది సర్వస్య విష్ఠితమ్' అందఱి హృదయములలో భగవంతుడధివసించు చున్నారని చెప్పబడినది. సర్వస్య అని చెప్పుటవలన పిపీలికాది బ్రహ్మపర్యంతముగల ప్రాణికోట్ల హృదయమందును, స్థావరాదులందునుగూడ భగవానుడు వసించు చున్నారని అర్థము. కావున తన హృదయమందున్న పరమాత్మను బొందుటకు పాపికి, చండాలునకు కూడ హక్కు కలదు. ఆత్మ అందఱియొక్క జన్మహక్కు అయియున్నది. కావున జాతి మత విచక్షణ లేక సర్వులును నిరాటంకముగ వారిని పొందుటకు యత్నింపవచ్చును. హృదయమందు నివసించుచున్నారని చెప్పుటవలన భగవంతుడు జనుల శరీరమందు అతి సమీపమున వర్తించుచున్నారని నిశ్చయించి పాపకార్యము లెవ్వియు చేయక, భగవత్ప్రాప్తికై నిరంతరయత్నశీలుడై యుండవలెను.

*(తరువాయి వచ్చే సంచికలో)*


Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatnam - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225





# మధురం మధురం మధురాధిపతే!

# మద్రాసు సంగీత సభలు అతి మధురం!

## -తిరువాయూరుకు దీటుగా సంగీత సభలు చెన్నయ్‌లో జరుగుతూ త్యాగరాజుకు నిత్యనీరాజన మిస్తున్నారు!-

ఆనాటి మ్యూజిక్ అకాడమీ ఏర్పాటులో 'హిందూ' పత్రికా స్థాపకుడైన టి. సుబ్బారావు ఉండీ- ఎం.ఎస్. సుబ్బలక్ష్మి, డి.కె. పట్టమ్మాళ్, రామానుజయ్యర్, వైద్యనాథ భాగవతార్ ప్రభృతుల గానశ్రవణానికి నీడనిచ్చారు. టి.టి.కె. వాసు భవనాన్ని భువనమంతగా పెద్దది చేసారు. ఈనాడు **'హిందూ' మురళి,** మనవారు **పప్పు వేణుగోపాలరావు** (ప్రధాన కార్యదర్శి) 'సరిగమ'ల పలుకుల ఒడిలో సమంగా ఉన్నారు. (మరికొన్ని విశేషాల్ని ముందు ముందు సంచికల్లో ముచ్చటించుకుందాం.) కర్ణములకు విందు పసందు కూర్చే తెలుగు వాగ్గేయమూర్తుల స్వరసరాలే కర్నాటక సంగీతం. కర్ణాటక సంగీతం ఎప్పటికీ చిరంజీవే! అట్టి చిరుజీవ జవసత్వం కూరుస్తున్న చెన్నయ్‌కు జేజేలు!! నిత్యమూ సంగీత సభలు జరుగుతూంటాయ్. ●

రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన
ధర రూ. 400/- మాత్రమే
లక్ష్మీ గవ్వలు
Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.

డా॥ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975
: 09840259871, 04424837505
BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

## అపర రాఘవేంద్రులు శ్రీ సుషమీంద్ర తీర్థ మహోదయుల - ఐదవ మహా సమాధి ఉత్సవాలు మహోన్నతంగా జరిగాయ్!!-




మంత్రాలయ పీఠాధిపతుల్లో రాఘవేంద్రులంతటి ఘనచరిత్ర, మహిమోపేతులెవరయ్యా- అంటే శ్రీ సుషమీంద్ర తీర్థ మహాస్వాముల వారేనని చెప్పాలి. వారి కాలంలో మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠ నిర్వహణ, పాలన, ఆరాధన, అన్న సంవతర్పణములు మహో న్నతంగా ప్రారంభమయాయి! ఆయన్ను ఫోటో తీసిన ఛాయాగ్రాహకుల చిత్రాల్లో వక్ష స్థలంపై నర సింహస్వామి కనిపించడం విశేషం.

అమెరికా వెళ్ళేముందు నేను శ్రీశ్రీ సుశమీంద్రులను వారి విశ్రాంత మందిరంలో కలుసుకున్నాను. నన్ను చూస్తూ వారు ఆశీర్వదిస్తూ కూర్చోమన్నారు. పళ్లెములోని గుప్పెడు అక్షితలు తీసి మంత్రించి యిచ్చి ప్రయాణంలో కూడా తీసుకుని వెళ్లమన్నారు. అటు తరువాత వారు ఆంతరంగికులకు సౌంజ్ఞ చేయగా- వారు కుంభకోణంలోని బృందావనము నందలంకరించిన- ఓ మణుగు పైగా బరువుతూగే శేషవస్త్రాన్ని వారి స్వహస్తాలతో నా మెడలో వేసారు. వారి మోములో నిరతమూ ఆనందం తాండవిస్తూనే ఉండేది. వారి అభయహస్త మెపుడూ ఆశీర్వదిస్తూనే ఉండేది. అలాటి మహోన్నత పీఠాధి పతి ఐదవ మహా సమారాధనను ఏప్రిల్ 24- 28 మధ్య అత్యంత వైభవంగా జరిపారు. కవులూ, రచయితలూ, ఆధ్యాత్మిక వేత్తలకు రొఖ్ఖ పూర్వకపు పురస్కారాలు యిచ్చారు. వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ సుశమీంద్ర తీర్థ మహాస్వామీ నమోస్తుతే!**
**మంత్రాలయ బృందావన వాసిత శ్రీ రాఘవేంద్రా నమో నమః**



బెంగుళూరు ఎస్.రామమూర్తి గారు రూపొందించిన చతుర్భుజ వాసవీ కన్యక





వాసవి జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య, ఆయన సతీమణి శివలక్ష్మి - ఆంధ్రప్రదేశ్ నుంచి పాదయాత్రగా తీసుకువచ్చిన వాసవి జ్యోతికి స్వాగతం పలుకుతున్న వైశ్య ప్రముఖులు ఎం.వీ.నారాయణగుప్తా, డాక్టర్ అజంతా కె.శంకరరావు, గుండా గోపాలకృష్ణ తదితరులు

# కొత్వాల్ మార్కెట్‌లో కొలువుతీరిన వాసవి జయంతి వేడుక

**శ్రీ వాసవీ స్తితీదేవియే పెనుగొండ ధర నవతరించిన వాసవీ కన్యక! వాస్తవముగా ద్రాక్షాయినిగా పెనుగుండమును కల్పించి, కాముకులకు కర్మదూరులకు కనువిప్పు చేసిన కలియుగ దాక్షాయిణియని నా విశ్వాసం!!**

వైశ్యుల శ్రేష్టత్వం దాన ధర్మములలోనే గాకుండగ, ధరణీపాలనలో కూడా శ్రేష్టమైన విధానానికి బాటవేసింది. వారు ధరణీ ధర్మపరులు. వారి వారి పేరుల్లోనే 'శ్రేష్టి'యని అంత్యభాగమున చేర్చి పిలవబడడానికదే కారణం. ఔత్తరాహుల్లోని వైశ్యులు కొందరు వ్యాపారార్థమై ఆంధ్ర, కర్ణాటక ప్రాంతములకు వచ్చి లాభాలలోని కొంతభాగమును గుప్తంగా దానముల్జేస్తూ 'గుప్త'యని కూడా పిలువబడిరని నాకున్న మిడిమిడి జ్ఞానము చెప్పుచున్నది. సనాతనాధుకమైన ఆ 'గుప్త' నామాన్ని శిఖరముగా తీసుకున్నవారే చాలా మందియని చెప్పవచ్చును. ఆర్యవైశ్యుల చెలిమి ఏడు దశాబ్దములుగా నాలో కలిమిగొన్నది. ఆ శ్రేష్ఠుడన్న పదమే శ్రేష్టి, చెట్టి, శెట్టి యని వాడుకలోనికి వచ్చింది.

## ధర్మగ్లాని కలుగకుండా అపారపారావార వ్యాపార సంపన్నులైన ఆర్యవైశ్యులు!

చెన్నయ్ వైశ్యుల్లో మరొక ప్రత్యేకత ఉన్నది. కళాసాహితీ పోషకులుగానే గాకుండా కళాకారులు, పద్యనాటక ప్రవీణులు, రాజకీయ రసరాట్టులు. రచయితలు, త్యాగులు, రంగారు బంగారు వ్యాపారులు, భవన నిర్మాతలు. దైనందిన కార్యక్రమాల్లో ఎడతెరపి లేకుండా ఉంటున్నప్పటికినీ, దాతృశీలానికి భంగం వాటిల్లనీయడం లేదు.

చెన్నయ్ మహానగరంలోని షావుకారుపేట అంటే ఆర్యవైశ్యులదే! వారి కనుచూపు దూరంలోనే కన్యకా పరమేశ్వరీ ఆలయం నిర్మించుకున్నారు. ఆ ఆవరణంలోనే ఓ మహిళా కళాశాల ఉన్నది. నిత్యాన్న సంతర్పణ మున్నది. ఇప్పుడా చుట్టుపక్కల ఉన్న ఆచారప్పన్ వీధిలో షిర్డీసాయి ఆలయాన్ని నిర్మించారు. చెన్నైయ్ మైలాపూరులో నరసింహస్వామి అయ్యర్ మైలాపూర్‌లో రెండవ షిర్డీగా సాయి ఆలయం నిర్మిస్తే, అప్పుడు ఆచారప్పన్ వీధిలో భక్త శిఖామణి ఆర్.ఆర్. నాథం బొంబాయి నుంచీ అద్దంలో చిత్రింపబడిన సాయిచిత్రమును తీసుకుని వచ్చి ప్రతి గురువారమూ సాయభజనలు చేసేవాడు. చెన్నైయ్ ఆర్యవైశ్యుల్లో సాయిభక్తి పెరగడానికి **నాథం** యెలా కారకుడయ్యాడో, ఇప్పుడా వీధిలో సాయిమందిరిం నెలకొనడానికి అజంతా శంకరరావు, ఎంవి నారాయణగుప్తా, గోపురం హరికృష్ణ, సి.హెచ్. రామమూర్తి, గొల్లపూడి మురళిలు ప్రేరకులయ్యారు. ఎంతోమంది వైశ్య శ్రేష్ఠులు వాసవీ కమ్ సాయి భక్తులయ్యారు. ●



చెన్నయ్‌లోని కన్యకా పరమేశ్వరి





కన్యకా పరమేశ్వరి ఆలయ పూజల్లో పాల్గొన్న భక్తులు-పాల బిందెలతో ఆలయానికి తరలి వస్తున్న భక్తులు



శ్రీ వాసవి దేవి అగ్నిప్రవేశం

శ్రీ వాసవీ ఆత్మహుతి కావించుకున్న శివసతి దాక్షాయిణియా అనే ఆలోచన నాలో ఉన్నది.



102 గోత్రముల ఆర్య వైశ్యులు

వాసవితో ఆత్మాహుతి చేసుకుని పవిత్రులయ్యారు.

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114